
www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 13 జనవరి 2023

5

తూర్పుగోదావరి



నేడు వైసిపి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని నాగులచెరువు మున్సిపల్ స్టేడియం ప్రాంగణంలో వైసిపి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించనున్నామని ఎంపీ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. గురువారం స్థానిక ఆటోనగర్ కాంప్లెక్స్ ఎదురుగా శ్రీకన్య ఇన్ ఎంఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరితో కలిసి ఆయన మాట్లాడారు. వైసిపి నగర శాఖ, ప్రభుత్వం సంయుక్తంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. భాగంగా మహిళలకు రంగవల్లుల పోటీలు, పురుషులకు పతంగుల పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు విలువైన బహుమతులు ఉంటాయన్నారు. రంగవల్లుల పోటీలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు.

పేపర్ మిల్ కార్మికుల సమస్యలపై

కలెక్టర్‌తో కార్మిక సంఘాల చర్చలు

నేడు యాజమాన్యంతో మాట్లాడేందుకు కలెక్టర్ హామీ



కలెక్టర్‌తో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎపి పేపర్‌మిల్లు కార్మికుల సమస్యలపై రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో ఎనిమిది కార్మిక సంఘాల నేతలు గురువారం కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలతతో మూడు గంటల పాటు చర్చలు జరిపారు. డిసిఎల్, ఎసిఎల్ అధికారులను కలెక్టర్ ఈ సమావేశానికి పిలిపించి నిబంధనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా కార్మికుల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. 31 నెలలుగా వేతన ఒప్పందం పెండింగ్‌లో ఉందన్నారు. చట్ట వ్యతిరేక, నిరంకుశ పద్ధతులకు పాల్పడుతున్న ఆంధ్ర పేపర్ మిల్ యాజమాన్యం చర్యలను ఆపాలన్నారు. మూడు ఏళ్లుగా లాభాలతో నడుస్తున్నప్పటికీ కార్మికులకు వేతనాలు పెంచకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ పేపర్ మిల్లు యాజమాన్యం మూడేల్లుగా చేపడుతున్న నిరంకుశ విధానాలను వివరించారు. కార్మిక నాయకుడు ముసుగులో కార్మికులను, కార్మికుల హక్కులను అమ్మేస్తున్నా ప్రవీణ్ చౌదరి ఆగడాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలోనే ఎన్నడూ జరగని కలెక్షన్ల పరంపర సాగిస్తున్న యాజమాన్య దశ్చర్యలను ఆమెకు వివరించారు. కార్మిక నేత రాజేష్ మాట్లాడుతూ క్యాంటీన్ రేట్లను తక్షణమే తగ్గించాలన్నారు. అలవెన్సులు వెంటనే ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్లను బాగు చేయించి కార్మికులకు ఎలాట్‌మెంట్ చేయించాలన్నారు. ఎఐటియుసి ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ మొత్తం పరిశ్రమంలో కోర్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. నాన్ కోర్ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి మిగిలిన కాంట్రాక్ట్ కార్మికులకు సీనియార్టీ ప్రకారంగా వైట్ కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం ఐఎన్‌టియుసి, ఎఫ్ఐటియు కార్మిక నాయకుడు శ్రీనివాస్, ఎఐటియుసి నాయకుడు జివి.రామారావు, టిఎన్‌టియుసి నాయకులు సుబ్బారావు మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెలా ఐదో తేదీన వేతనాలు ఇవ్వాలన్నారు. ఉద్యోగాల నుంచి తొలగించిన పర్మినెంట్ సెక్యూరిటీ కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ సమస్యలపై కలెక్టర్ స్పందించారు. సమస్యలపై అవగాహన వచ్చిందని, శుక్రవారం పేపర్‌మిల్లు యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత, జెసి తేజ్ భరత్

భవన నిర్మాణాలు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను మరింత వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ మాధవీలత తెలిపారు. గురువారం విజయవాడలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్యాంపు కార్యాలయం నుంచి సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, ఆరోగ్యం, పాఠశాలలు, పంచాయతీరాజ్ తదితర శాఖలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ మాధవీలత ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిపై కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో పౌష్టికాహార లోపం ఉన్న 23,932 మందిని గుర్తించామన్నారు. వారికి నూరు శాతం పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో 320 మంది బాలికలు ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్నారన్నారు. జిల్లాలో తక్కువ బరువు ఉన్న పిల్లలు 4,027 మంది ఉండగా వారికి వైఎస్ఆర్ సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. 518 మందికి సంబంధించి ప్రత్యేక పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు 7,436 మంది తక్కువ బరువు ఉన్న పిల్లలను గుర్తించామన్నారు. ప్రాథమిక పాఠశాల పరిధిలో 1,075 మంది బడిబయట పిల్లలను గుర్తించామన్నారు. తొలిదశలో 235 మందిని తిరిగి పాఠశాలల్లో చేర్పించామన్నారు. ఉన్నత పాఠశాలకు సంబంధించి బడిబయట ఉన్న 1,253 మందికి తొలివిడతలో 652 మంది స్కూలు వస్తున్నారన్నారు. 23 మంది హైరిస్క్ గర్భిణులకు గుర్తించి ప్రత్యేక వైద్యం అందిస్తున్నామని తెలిపారు. కోవిడ్‌కు సంబంధించి జిల్లాలో రూ.2.76 కోట్ల పరిహారాన్ని అందించామన్నారు. ఉపాధి పనణథకంలో 59 లక్షల పనిదినాలకు ఇప్పటి వరకు రూ.42.77 లక్షలు కల్పించాలమన్నారు. సగటు వేతనం రూ.220.80 చెల్లించామన్నారు. అమృత సరోవర్ క్రింద జిల్లాలో 75 చెరువుల అభివద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు 19 పూర్తి చేశామన్నారు. జిల్లాలో 390 గ్రామ సచివాలయాలకు గాను 311 భవనాలు పూర్తి చేశామన్నారు. 373 ఆర్‌బికెలకు 273 పూర్తి చేశామని, 61 తుది దశలో ఉండగా 8 చోట్ల స్థలాలను సేకరించాల్సి ఉందన్నారు. జిల్లాలో 337 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లకు 169 పూర్తి చేశామన్నరు. సచివాలయాల ద్వారా సగటున 80 రకాల సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి తేజ్‌భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, సిపిఒ కె.ప్రకాశరావు, డిపిఒ పి.జగదాంబ, డిఎంహెచ్ఒ కె.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

కొవ్వూరులో రైళ్లు ఆపాలని వినతి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు రైల్వే స్టేషన్లో గతంలో మాదిరిగా అన్ని రైళ్లు యథావిధిగా ఆపాలని కోరుతూ సిపిఎం నాయకులు స్టేషన్ సూపరింటెండెంట్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈ వినతిపత్రంపై పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజలు, వ్యాపారులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోవిడ్ కారణంగా కొవ్వూరులో రైళ్ల రాకపోకలు అన్నీ నిలుపుదల చేశారన్నారు. ప్రస్తుతం దేశంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నా కొవ్వూరులో మాత్రం రైళ్లను ఆపట్లేదన్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆర్‌టిసి ఛార్జీలు విపరీతంగా పెరిగి ప్రయాణం అందరికీ భారమైందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లాలంటే రాజమహేంద్రవరం వెళ్లి అక్కడ నుంచి రైళ్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కొవ్వూరు రెవెన్యూ, పోలీస్ డివిజన్ కేంద్రాలుగా ఉందన్నారు. అంతేకాకుండా జిల్లా కోర్టు కూడా ఉందన్నారు. హోం మంత్రి సైతం ఇక్కడే ఉన్నా రైళ్లు ఆగకపోవడం శోచనీయమన్నారు. అధికారులు స్పందించి రైళ్లను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సిపిఎం నాయకులు డి.రాధాకృష్ణ, పడాల గంగాధరరావు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టు విజేత 'కృష్ణా'

ప్రజాశక్తి - గోపాలపురం

సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా కృష్ణాజిల్లా జట్టు నిలిచింది. ఆర్ అండ్ ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీలు గురువారంతో ముగిశాయి. రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. విజేత జట్టుకు ఫౌండేషన్ డైరెక్టర్ గంటా మధుకృష్ణ, కొవ్వూరు డిఎస్‌పి వర్మ చేతుల మీదుగా ట్రోఫీని, రూ. 50వేల నగదు బహుతిని అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన గుంటూరు జట్టుకు రూ.40వేలు, తతీయ స్థానంలో నిలిచిన ప్రకాశం జట్టుకు రూ.30వేలు, నాలుగో స్థానంలో విజయనగరం జట్టుకు రూ.20వేలు అందించారు. అదేవిధంగా పురుషుల విభాగంలో కృష్ణా, గుంటూరు, తూర్పుగోదావరి, నెల్లూరు జట్లు వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో నిలిచాయి. అనంతరం ఎంఎల్ఎ తలారి మాట్లాడారు. ఓటమి విజయానికి నాంది అన్నారు. విజేత టీమును, ఇతర క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రవీంద్ర, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, సిఐ ఎ.శ్రీనివాసరావు, పిన్నమనేని చిన్నబాబు, ఎస్‌కె ఖాదర్, కోచ్‌లు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంఎల్ఎ తలారి తదితరులు

14న చీకటి జిఒ ప్రతుల దహనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజాస్వామిక విలువలను, రాజ్యాంగ హక్కులను, భావ వ్యక్తీకరణ హక్కులను హరించివేస్తూ, నియంతత్వ విధానాలతో ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1ను రద్దు చేయాలని కోరుతూ 14న జిఒ ప్రతుల దహనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అప్రజాస్వామిక జిఒ 1 రద్దు పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ ముప్పాళ్ల సుబ్బారావు పిలుపునిచ్చారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు కార్యచరణ నిర్వహించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిఒ ప్రతుల దహనం కార్యక్రమాలను నిర్వహిచాలని సమావేశం పిలుపు నిచ్చిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, కార్మిక, ప్రజాసంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

సంక్రాంతి పండుగ సందర్భంగా పలు సచివాలయాల వద్ద పారిశుధ్య కార్మికులకు గురువారం దుస్తులను పంపిణీ చేశారు. కొంత నగదు, నిత్యావసర వస్తువులు అందించారు. గజ్జరంలో సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు, కార్యదర్శి హేమంతి, వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, కార్యదర్శి శ్రీనివాస్, పెద్దేవంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - నిడదవోలు



నిడదవోలు మండలం సింగవరంలో అవగాహనా సదస్సు

సంక్రాంతి పండుగ ముసుగులో కోడిపందేలు, పేకాట, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం నేరమని తహశీల్దార్ ఎం.గంగరాజు అన్నారు గురువారం మండలంలోని సింగవరం పెద్ద రామాలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడారు. భారతీయ సంస్కతి సంప్రదాయాలను వెల్లడించే క్రీడలకు మాత్రమే అవకాశం ఇవ్వాలన్నారు. జూదాలు జోలికి పోకుండా సంప్రదాయ క్రీడా పోటీలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు టౌన్ ఎస్ఐ పి.నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గోపాలపురం : సంక్రాంతి సంబరాల నేపథ్యంలో జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ కె.రామకృష్ణ హెచ్చరించారు. బుధవారం మండలంలోని చిట్యాల పంచాయతీ వద్ద సర్పంచ్ నూతంగి సరోజిని ఆధ్వర్యంలో గ్రామస్తులకు సంక్రాంతి సంబరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, సహకరించినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నూతంగి దొరబాబు, వైసిపి నాయకులు ఎం.రవి, విఆర్ఒ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోరుకొండ : రానున్న సంక్రాంతి సందర్భంగా బంధువుల ఇళ్లకు, ఇతర ప్రాంతాలకు ఇంటిని వదిలి వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శారదాసతీష్ అన్నారు. విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. బ్యాంకు లాకర్లలో దాచుకోవడం లేదా తమవెంటే తీసుకెళ్లడం చేయాలని సూచించారు. జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే మండలంలోని 22 గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు.

చాగల్లు : సంక్రాంతి పండుగ సందర్భంగా ఇళ్లు వదిలి వెళ్లే వారు చోరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ ప్రజలకు సూచించారు. ఇళ్లను వదిలి వెళ్లేవారు విలువైన వస్తువులను తెలిసిన వారి వద్ద, లేదా బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలని సూచించారు. ఇళ్లకు, గేట్లకు వేసిన తాళాలు రోడ్డుపై వెళ్లే వక్తులకు కనిపించకుండా చూసుకోవాలన్నారు. ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఉండ్రాజవరం : జూదాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఐ కె.రామారావు అన్నారు. గురువారం వడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనతంరం సంప్రదాయ క్రీడలైన కబడ్డీ, స్లో సైక్లింగ్, ముగ్గుల పోటీలు, గోనె సంచులలో నడక, లెమన్ అండ్ స్పూన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘుమండ తేజశ్రీ, ఉప సర్పంచ్ సిద్ధార్థ రాజు, నాయకులు రఘుమండ శ్రీను, వేంద్ర రమేష్, గంధం మునేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి భూపతి, విఆర్ఒ వీరభద్రరావు, ఎఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుల్ సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలు విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. **రాజమహేంద్రవరంలో** విజన్ అకాడమీ డైరెక్టర్ అండ్ చైర్మన్ యాగ గోవిందరాజు ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ సంప్రదాయ వస్త్రధారణలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. వివిధ సాంస్కృతిక కార్యక్రామాలతో అలరించారు. హరిదాసు కీర్తనలు, డూడు బసవన్న, వేషధారణతో పిల్లలు ఆకొట్టుకొన్నారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, ఆటలపోటీలు నిర్వహించారు. విజేతలకు గోవిందరాజు బముమతుల అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అంతేకాకుండా ఎప్పుడూ చదువు ఒత్తిడిలో ఉండే విద్యార్థులకు ఇవి ఉపశమనాన్ని ఇస్తాయన్నారు. పండుగల విశిష్టత, పాడి పంటలు, రైతు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ అకాడమీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **తాళ్లపూడిలో** కరిబండి విద్యాసంస్థల డైరెక్టర్ కె.త్రినాథస్వామి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వమించారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రేడియంట్ పబ్లిక్ స్కూల్ చిన్నారులు బండి విద్యాసంస్థల్లోని అన్ని తరగతుల విద్యార్థులు సంప్రదాయ రీతిలో దుస్తులు ధరించి ముగ్గులు వేశారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. **గోపాలపురం** సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు పెద్దఎత్తున నిర్వహించామని ప్రిన్సిపల్ సిస్టర్ మార్గరెట్, కరస్పాండెంట్ సిస్టర్ రెజీనా తెలిపారు. దొండపూడి గ్రామంలో గల పాఠశాలలో ఈ కార్యక్రమం చేపట్టారు. భోగి మంటలు, సంక్రాంతి ముగ్గులు, నత్యాలు, ఆటలు పోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు.



గోపాలపురం మండలం దొండపూడి సెయింట్ మేరీస్ పాఠశాలలో...



తాళ్లపూడిలో...



రాజమహేంద్రవరం విజన్‌అకాడమీలో సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

ఆర్‌టిసి ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై దృష్టి


ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆర్‌టిసి ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమేరకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దృష్టి పెట్టిందనిరాష్ట్ర రోడ్డు రవాణా శాఖ చైర్మన్ ఎ.మల్లికార్జునరెడ్డి, ఎమ్‌డి సిహెచ్.ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో రూ.46 లక్షలతో నిర్మించిన డిస్పెన్సరీని రాష్ట్ర రోడ్డు రవాణ శాఖ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఎమ్‌డి సిహెచ్. ద్వారాకా తిరుమలరావు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంపీ మార్గాని భరత్‌రామ్‌లతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్ మాట్లాడారు. రాజమహేంద్రవరం ఆర్‌టిసి డిపోకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ ప్రాంతంలో డిస్పెన్సరీని ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. ముఖ్యమంత్రి వైద్యరంగానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆర్‌టిసి ఉద్యోగుల కోసం ఈ డిస్పెన్సరీని ఏర్పాటు చేశారన్నారు. ఆర్‌టిసి చైర్మన మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగులకు సిఎం జగన్ ఉద్యోగ భద్రతను కల్పించారన్నారు. ఎమ్‌డి ద్వారకా తిరుమల రావు మట్లాడుతూ సంస్థ అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆర్‌టిసి ఉద్యోగుల ప్రతినెలా రూ.100 విరాళాలతో రూ.30 కోట్ల నిధులు సమకూర్చుకొని విజయవాడలో ఆధునిక వసతులతో కూడిన ఆసుపత్రిని నిర్మించుకున్నామన్నారు. ఎంపీ బోసు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తున్న ఈ రోజుల్లో జగన్ ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చి ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ మేడపాటి షర్మిళారెడ్డి, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, ఎపి ఖాదీ బోర్డు చైర్మన్ పిల్లి నిర్మల, ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎస్‌కె.షబ్నం, ఆర్ఎం షర్మిళాఅశోక్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి మల్లికార్జునరెడ్డి

కార్టూ'నిజం'



నేను పెద్దగా చదువుకోపోయినా... మీకంటే... నా సలహాలనే పాటిస్తారయ్యా మా పేద్ద.. సారు..! తెలుసా..!!!

వెంకటాయపాలెంలో పొలంబడి

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వెంకటాయపాలెంలో గురువారం పొలంబడిని ఎఒ బి.రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా రైతు శిక్షణా కేంద్రం ఎడి ఎ రంగారావు పాల్గొన్నారు. తెలిపారు. రైతులను ఐదు గ్రూపులుగా విభజించి పొలంలో ఉన్న మిత్ర, శత్రు పురుగుల వివరాలు సేకరించారు. వరి వేసిన 45 రోజుల వరకు ఏ కారణం వల్లనైనా ఆకులు, పిలకలు రాలిపోతే తొందరపడి రసాయన పురుగు మందులను వినియోగించరాదన్నారు. మిత్ర పురుగులు పైరుకు హాని చేసే శత్రు పురుగులను తింటూ జీవిస్తాయి కాబట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం లేదన్నారు. వరి పైరుకు 45 రోజుల వరకు పునరుత్పత్తి ప్రక్రియ చాలా వేగవంతంగా ఉంటుంది కాబట్టి కోల్పోయిన ఆకులు, పిలకలు తిరిగి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నబాబు, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బూరుగుపల్లి పరామర్శ

ప్రజాశక్తి - పెరవలి

మండలం మల్లేశ్వరంలో ఇటీవల మరణించిన శివదాళ్ల వీరయ్య, కట్టుంగ వెంకటేశ్వరరావు, బోడపాటి మారియ్య, కోటిపల్లి శెంచమ్మ, ఓబిలిశెట్టి సూరిపండు, మండేపూడి మల్లేశ్వరరావు కుటుంబాలను టిడిపి నిడదవోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు గురువారం పరామర్శించారు. మృతులకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట టిడిపి గ్రామ అధ్యక్షులు ఆకుల వెంకటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ ఎం.బుజ్జి, మాజీ సర్పంచ్ పి.కృష్ణమూర్తి, కె.సుబ్రహ్మణ్యం, కె.సాంబమూర్తి, కె.నరసింహరావు, ఎం.బాబి, ఎ.సత్తిరాజు, సిహెచ్.సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి - రాజానగరం

అంతర్ కళాశాలల వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో గురువారం ఉత్సాహంగా జరిగాయి. దికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పది కేటగిరీల్లో పోటీలను నిర్వహించారు. కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు ఛాంపియన్ షిప్‌ను సాధించింది. కాకినాడ విఎస్.లక్ష్మి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు చెందిన పి.ధాత్రి బెస్ట్ ఉమెన్ వెయిట్ లిఫ్టర్ అవార్డును దక్కించుకున్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన 19 మందిని ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక చేశారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఓఎస్‌డి ఆచార్య ఎస్.టేకి అభినందించారు. వారికి మెడల్స్ అందించారు. ఈ కార్యమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.రామ్‌గోపాల్, సెలక్షన్ కమిటీ సభ్యులు బి.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

'చిలుకూరి'కి పురస్కారం

ప్రజాశక్తి - కడియం

మైనేని వెంకటరత్నం వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కవితల పోటీల్లో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చిలుకూరి శ్రీనివాసరావు, 'ప్రమాద గంటికలు' శీర్షికన రాసిన కవిత ఉత్తమ కవితగా ఎంపికైంది. ఈ మేరకు గురువారం పెద్దాపురంలో జరిగిన సభలో ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శి టి.చక్రవర్తి, అధ్యక్షులు జి.నగేష్ బాబు, ప్రముఖ తెలుగు సాహితీవేత్త కళాశాల అధ్యక్షులు జోశ్యుల కృష్ణబాబు చేతుల మీదుగా శ్రీనివాసరావు జ్ఞాపికను అందుకున్నారు

'నల్లూరి' కుటుంబానికి ఎంఎల్ఎ గోరంట్ల పరామర్శ

ప్రజాశక్తి - కడియం

ఇటీవల మృతి చెందిన మండలంలోని మురమండకు చెందిన నల్లూరి లక్ష్మి కుటుంబ సభ్యులను రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కుమారులు సత్యనారాయణ, బాబులు, మనువడు, ఐటిడిపి సభ్యులు నల్లూరి రామకృష్ణలను పరామర్శించి ఓదార్చారు. ముందుగా లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు వి.నాని, పి.రామారావుచౌదరి, సూర్య ప్రకాశరావు తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - బిక్కవోలు

కాపవరంలో గ్రాసిం ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో రూ.1.60 కోట్లతో పలు గ్రామాల్లో నిర్మించే కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్ నిర్మాణాలకు ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈ భవనాలు ప్రజలకు వివిధ అవసరాల నిమిత్తం ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ యూనిట్ హెడ్ కృష్ణన్, గ్రాసిమ్ హెచ్‌ఆర్ మురలీకృష్ణ, సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ, ఉపసర్పంచ్ గోపాలకృష్ణ, ఎంపిటిసి సభ్యులు ఎం.భీష్ముడు, దేవస్థానం కమిటీ చైర్మన్ సత్యం శెట్టి గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాల నివారణకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ద్వారా మాతా, శిశు మరణాలను నివారించొచ్చని వైద్యాధికారి ఆర్.ప్రసాద్ అన్నారు. కలెక్టర్ అదేశాల మేరకు గురువారం స్థానిక పిహెచ్‌సిలో ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, జిఆర్‌డబ్ల్యూఎస్ ఎడ్యుకేషన్ విభాగాలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 10 నుంచి 19 ఏళ్ల వయస్సు గల బాలికల్లో రక్తహీనత గల వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐరన్ మాత్రలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఉషారాణి, ఐసిడిఎస్ పిఒ శ్రీలక్ష్మి, ఎంఇఒ పివిఎస్.నాగరాజు, ఎపిఎం సుబ్బారావు పాల్గొన్నారు.

59 పరిపాలనా భవనాల నిర్మాణం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలంలో అన్ని గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా పరిపాలనా సౌలభ్యంలోగా భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయిలు వెచ్చించి 59 భవనాలను, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని సేవలు ఒకేచోట అందుబాటులో ఉంచే విధంగా సచివాలయం వ్యవస్థను అమలు చేస్తున్నట్టు చెప్పారు. దానిలో భాగంగానే మండలానికి మంజూరైన 59 భవనాలకు ఇప్పటికే 12 భవనాలు పూర్తయి ప్రారంభాలు చేసుకోగా, మరో 10 భవనాలు మరో పది రోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మిగిలిన భవనాలు విషయంలో కాంట్రాక్టర్ల సమస్యల వలన కొంత జాప్యం ఉన్నా వాటిని పూర్తిగా చేయనున్నట్టు ఆయన చెప్పారు. కాపవరం గ్రామంలో నిర్మించిన వంతెన పనులు పూర్తి కాగా దానికి ప్రారంభోత్సవంతో ప్రమేయం లేకుండా,ప్రజల ఇబ్బందులు తీర్చడమే లక్ష్యంగా వాడుకలోకి తెచ్చినట్లు ఎంపిపి సత్తిబాబు చెప్పారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. సమావేశంలో ఎంపీడిఒ డి.శ్రీ లలిత, ఎఒ విప్పర్తి వీర సాయి బాబు పాల్గొన్నారు.

ఉపాధి పనులు నాణ్యంగా చేపట్టాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఎటువంటి ఆడిట్ అభ్యంతరాలకు తావులేకుండా ఉపాధి హామీ పనులు అత్యంత నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ అడపా వెంకటలక్ష్మి ఆదేశించారు. అచ్చంపేటలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల రికార్డులను, మస్తరులను పరిశీలించి పనులు నాణ్యంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పిడి వెంట మండల ఉపాధిహామీ ఎపిఒ ప్రభాకరరావు, ఫీల్డు అసిస్టెంట్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సిఐడి వలలో 'పచ్చ ముఠా'

- జమ్మలమడక నాగమణి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకున్న చంద్రబాబు నేడు నీతీ కబుర్లు చెబుతుండడం సరికాదని రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు నారాయణ విద్యా సంస్థల అధినేత ఇండ్లు, కార్యాలయాలపై సిఐడి దాడుల నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడారు. సిఐడి దాడులల్లో పచ్చ బ్యాచ్ అవినీతి అక్రమాలు బయటపడుతున్నాయన్నారు. చంద్రబాబు బంధువులు, పచ్చ బ్యాచ్ కలిసి అతిపెద్ద కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. అమరావతి భూముల వ్యవహారంలో టీడీపీ పెద్దల గుప్పిట్లో బడుగులకు చెందిన అసైన్డ్ భూములు దాదాపు 932 ఎకరాలు చంద్రబాబు బృందం పేర ఉన్నాయని ఆరోపించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో 2014 నాటికి ఎస్సీ, బీసీ రైతుల పేరిట ఉన్న అసైన్డ్ భూములు గత సర్కారు హయాంలో ఇతరుల పేరుతో సీఆర్‌డీఏ రికార్డుల్లో నమోదు చేసుకుని భారీ కుంభకోణానికి పాల్పడ్డారనీ, రాజధాని నిర్మాణం తరువాత అమరావతిలో ఎకరా మార్కెట్ విలువ కనీసం రూ.4 కోట్లకు చేరుతుందని నాడు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబే ప్రకటించిన సంగతి గుర్తు చేశారు. టీడీపీ పెద్దలు హస్తగతం చేసుకున్న 932.72 ఎకరాల అసైన్డ్ భూముల మార్కెట్ విలువ రూ.3,730.88 కోట్లకు పైమాటేనని ఆరోపించారు. చంద్రబాబు, తన బ్యాచ్ పాపం పండే రోజు త్వరలోనే ఉందని జమ్మలమడక స్పష్టం చేశారు.

ఘనంగా 'శ్రీ సూర్య' కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం నీలాద్రి పేట గ్రామ శివారు పరిణయ ఫంక్షన్ హాల్ శ్రీ సూర్య జూనియర్‌కళాశాల 8 వ వార్షిక స్పార్క్-23 వేడుకలు నిర్వహించారు. కరెస్పాండెంట్ పోకల జగదీశ్, అధ్యాపక బృందం ఆధ్వ ర్యంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కరెస్పాండంట్ జగదీష్ ఆకాక్షించారు.

హౌసింగ్ ఎఇకి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -ఏలేశ్వరం

ఏలేశ్వరం గృహ నిర్మాణ శాఖ ఏఈ సువర్ణరాజ్‌కు ఏలూరు గహ నిర్మాణ శాఖ డీఈగా పదోన్నతిపై నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సువర్ణరాజ్‌ను గృహనిర్మాణ కార్యాలయంలో ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కె శ్రీనివాసరావు సన్మానించారు. ఈ సందర్భంగా డీఈ ఆర్ వేణు గోపాలరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఎం.సుబ్బారావు, కె.ఆనంద్‌కుమార్, పి.రత్న రాజు, కంప్యూటర్ ఆపరేటర్ బి.ప్రసాద్ సువర్ణరాజ్‌కు అభినందనలు తెలియజేశారు.

అంబానీ, ఆదానీల ఎస్టేట్‌గా దేశం

- ఎంఎల్‌సి ఐ. వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - పెద్దాపురం

75 సంవత్సరాల స్వతంత్ర భారతం సాధించిన సంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను,వనరులను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ దేశాన్ని అంబానీ, ఆదానీల ఎస్టేట్‌గా ప్రభుత్వాలు మార్చి వేస్తున్నాయని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఐ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడుల పార్లమెంటు సభ్యులు కేంద్రంలో ఈ అమ్మకాలకు వంత పాడుతున్నార న్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పినట్లు ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం కాదని పోలీసు ప్రభు త్వమన్నారు. సిపిఎస్ రద్దు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

చేస్తానన్న మాట గాలికి వదిలేశారన్నారు. ఉద్యోగులు, కార్మికులు తమ హక్కులసాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేయకుండా ప్రభుత్వం నిర్బంధాన్ని ఎక్కుపెట్టిందన్నారు.రైతే రాజని కబుర్లు చెప్పే ప్రభుత్వం కల్లాల్లోనే ధాన్యం కొంటామని, సంచులు ఇస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. శాసనమండలిలో ఒక్క రోజు కూడా ముఖ్యమంత్రి పాల్గొనలేదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయటం లేదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పదోన్నతులను కూడా భర్తీ చేయటం లేదన్నారు. విద్యారంగంలో చేసే మార్పులు కూడా ప్రజాస్వామ్య బద్ధంగా చర్చించి చేయటం లేదన్నారు. నాలుగేళ్ల కాలంలో ఒక్క డిఎస్‌సి కూడా తీయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. ఏకో పాధ్యాయ పాఠశాలలతో నాణ్యమైన విద్యను ఎలా అందిస్తారో చెప్పాల న్నారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి,ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ గిరిధర్ గోపాలకృష్ణ, సూరిబాబు పాల్గొన్నారు.




బహుమతి అందుకుంటున్న టైసన్

వెయిట్ లిఫ్టింగ్‌లో హెచ్‌సి టైసన్ ప్రతిభ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి పోలీస్ సేషన్లో విధిని నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ గుబ్బల శ్రీనివాసమూర్తి (టైసన్) అమలాపురంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వెయిట్ లిఫ్టింగ్‌లో రెండవ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గండేపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గణేష్ కుమార్, సిబ్బంది ఆయనను అభినందించారు.



వాటర్ టన్‌లు పంపిణీ చేస్తున్న మట్టే సోదరులు

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం వాలు తిమ్మాపురంలో లలిత ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్తలు మట్టే ప్రసాద్ బాబు, మట్టే శ్రీనివాస్‌లు గురువారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సైనం బుల్లెమ్మ అధ్యక్షతన జరిగిన సభలో మట్టే సోదరులు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలని ఉద్దేశంతో ఈ ప్లాంట్ నిర్మించామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నివసిస్తున్న కుటుంబాల వారందరికీ 600 వాటర్ క్యాన్లు మట్టే బ్రదర్స్ పంపిణీ చేశారు. అనంతరం సైనం సాల్మన్ రాజు ఆధ్వర్యంలో వారిని ఉచిత రీతిన సన్మానించారు.

మాజీ సైనిక అధికారికి సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలో నిరంతరం క్రీడాభివృద్ధికి తోడ్పడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న మాజీ సైనికాధికారి కుంచే తాతారావును .గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు సాలువాలు, పూలమాలలతో సన్మానించారు. తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కష్ణమూర్తి, దివిలి మాజీ సర్పంచ్ కొత్తుం వెంకట శ్రీనివాసరావు, కిర్లంపూడి మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, చదలాడ మాజీ ఎంపీటీసీ కాశి బాబు,సిరివాడ మాజీ సర్పంచ్ బూరాడ అప్పారావు, చౌదరి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, పాల్గొన్నారు.

గండ్రేడులో రైతులకు డివిడెండ్ల పంపిణీ

ప్రజాశక్తి - పెదపూడి:

గండ్రేడులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో డివిడెండ్లు పంపిణీ, రచ్చబండ కార్యక్రమాలను ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఈ సొసైటీలో సుమారు 1543 మంది రైతులకు వారి షేర్ ధనంపై రూ.11.20 లక్షలు డివిడెండ్లు పంపిణీ చేశారు. అలాగే సొసైటీ సీజీఎఫ్ నిధులు రూ. 1.50లక్షలతో నిర్మించిన రచ్చబండను ఎమ్మెల్యే ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ యార్లగడ్డ అమ్మన్న చౌదరి, ఎంపీపీ కేతా తులసి, సర్పంచ్ కుడిపూడి మాధవీలత శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలు పట్టేందుకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో కుక్కలబెడద తీవ్రంగా ఉండటమే కాకుండా కోళ్లు, పశువులు మనుషులపై దాడులకు పాల్పడు తున్నందున ఆ గ్రామంలో పంచాయతీ అధికారులు కుక్కల నిర్మూలనకు చర్యలు ప్రారంభించారు.గురువారం ప్రజాశక్తిలో ప్రచురితమైన 'వీధి కుక్కల దాడిలో కోళ్ల మత్యువాత' వార్తకు స్పందించిన జిల్లా పంచాయతీ అధికా రులు వెంటనే ఆ గ్రామంలో కుక్కలను పట్టించాలని పెద్దాపురం ఇన్‌చార్జ్ మండల విస్తరణ అధికారిని ఆదేశించారు.దీనిపై ఇన్‌చార్జ్ మండల విస్తరణా ధికారి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి వెళ్లిన వెంటనే కాండ్రకోటలో కుక్కలను పట్టుకునే కార్యక్రమం చేపడతామని తెలిపారు.

గృహ నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు పథకంలో కొమరగిరి లేఅవుట్‌లో చేపట్టిన గృహనిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో గృహనిర్మాణ ప్రగతిపై గురువారం సాయంత్రం హౌసింగ్ ఏఈలు, కాంట్రాక్టర్లు, సంబంధిత విభాగాలతో సమీక్షించారు.

ప్రిన్సిపల్‌గా ప్రయాగమూర్తి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి నియమితులయ్యారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకట్రావు స్వచ్ఛంద పదవీ విరమణతో ప్రస్తుత బోటనీ అధ్యాపకుడు ప్రయాగమూర్తిని ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

ప్రజాశక్తి - కోటనందూరు

: ఖరీఫ్ వరి పంటల సాగు చేస్తున్న రైతులు వద్ద నుండి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు పెద్దాపురం ఆర్‌డిఒ సీతారామారావు ఆదేశాలను జారీ చేశారు. గురువారం కోటనందూరు తహశీల్దార్ కార్యాల యంలో అధికారులతోనూ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైతు భరోసా సిబ్బంది, మిల్లర్లు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని, గ్రేడింగ్ చేయడం విషయంలో నిబంధన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ కిరణకుమార్, వ్యవసాయశాఖ అధికారి కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి అధికారులతో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బాలయోగి స్టేడియం నందు జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేపట్ట వలసిన ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను గతంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మాదిరిగా విజయవంతంగా నిర్వహించడానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లాస్థాయి అధికారులు ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విధినిర్వహణ లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులను సత్కరించేందుకు శాఖల వారీగా నిర్దేశిత నమూనాలో ప్రతిపాదన లను ఈ నెల 20వ తేదీ లోపున సమర్పించాలని తెలిపారు. అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని డిఆర్ఓ జిల్లా స్థాయి అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి కె. లతామాధురి, ఆర్‌డిఒ వసంత రాయుడు, డిఎఒ కష్ణకుమారి, సిపిఒ వెంకటేశ్వర్లు, ఇ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.నాగేశ్వరరావు, ఉద్యాన అధికారి ఎన్.మల్లికార్జునరావు, డిసిహెచ్ ఎస్.పద్మశ్రీ రాణి, వివిధ శాఖల జిల్లా సాయి అధికారులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-మండపేట



మరమ్మతులు చేస్తున్న దృశ్యం

మండపేట బైపాస్ రోడ్డుకు కొంతకాలంగా అభివృద్ధికి నోచుకోక పోవడంతో పాడైపోయి గోతుల మయం మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించారు ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. సుమారు రెండు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డును రూ.49 లక్షలతో మరమ్మతులు చేస్తున్నామని జెఇ సూర్యనారాయణ గురువారం తెలిపారు.

గంజాయి స్వాధీనం.. వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం పెద్దవంతెన సమీపంలో ఆరుకేజీల గంజాయితో శ్రీనివాసరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ముమ్మిడివరం ఎస్ఐ సురేష్ బాబు గురువారం తెలిపారు. ముగ్గురు వ్యక్తుల పర్యార్యారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తెల్ల దోమ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-అయినవిల్లి

శానిపల్లిలంక గ్రామంలో ఉద్యాన అధికారి యం.బబిత అధ్యక్షతన ఉద్యాన శాఖ, ఆత్మా సౌజన్యంతో కొబ్బరిని ఆశించే రూగోస్ తెల్ల దోమ నివారణ చర్యలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆత్మ ప్రాజెక్ట్ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ కొబ్బరిలో నిరంతరం నష్టం కల్గిస్తున్న రూగోస్ తెల్ల దోమకు రైతులు నిరంతరం నివారణా చర్యలు చేపట్టాలని కోరారు. నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంబల గోపి కుమారి, డిఆర్‌సి ఎఒ మనోహర్, ఉద్యాన సహాయకులు శ్రీను బాబు, ప్రసాద్, సుధాకర్, సత్య ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

మూలస్థానంలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మూలస్థానంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు గానుగుల చిన్న, పార్టీ నేతలు ఈదల సత్తిబాబు, మానుపాటి శ్రీను, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.